తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
వరంగల్ - ఆదిలాబాద్
హన్మకొండ | జనగాం | ములుగు | నిర్మల్ | మంచిర్యాల
ప్రొ॥ జయశంకర్ భూపాలపల్లి | కొమురం భీం అసిఫాబాద్
మహబూబాబాద్
ఆదివారం
14 డిసెంబర్ 2025
పేజీలు : 08

# అసంపూర్తిగా గురిజాల జీపీ భవనం

- పదేండ్లయినా పట్టించుకోని వైనం
- అద్దె ఇంట్లోనే కార్యాలయ నిర్వహణ
- ఇది మేజర్ గ్రామపంచాయతీ దుస్థితి



**వరంగల్ బ్యూరో, డిసెంబర్ 13 (జనం సాక్షి)** : వరంగల్ జిల్లాలోని నర్సంపేట మండలం గురజాల మేజర్ గ్రామపంచాయతీ భవనం నిర్మాణం అసంపూర్తిగా ఉంది. సుమారు పది సంవత్సరాల క్రితం గ్రామపంచాయతీ భావన నిర్మాణం కోసం పనులు ప్రారంభించారు. స్లాబ్ వరకు నిర్మాణం చేసి ఆపేశారు. అప్పటినుండి ఇప్పటివరకు గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి కావలసిన ఎలాంటి అభివృద్ధి జరగలేదు. గత పది సంవత్సరాల అధికారంలో ఉన్న వాళ్లు, ఆయా ప్రజాప్రతినిధులు గ్రామపంచాయతీ పూర్తిస్థాయి భవనం నిర్మాణానికి పూనుకున్న దాఖలాలు లేవు.

వార్త మెయిన్ 7లో



# రెండో పోరుకు రంగం సిద్ధం

- ఎన్నికల పోలింగ్ నిర్వహణను పరిశీలించిన జిల్లా కలెక్టర్ రాహుల్‌శర్మ
- బ్యాలెట్ బాక్సులతో బయలుదేరిన ఎన్నికల సిబ్బంది

వార్త మెయిన్ 7లో

## పంచాయతీ ఎన్నికలు సమర్థవంతంగా నిర్వహించాలి

- వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద
- పోలింగ్ డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల పరిశీలన

**వరంగల్ ప్రతినిధి, డిసెంబర్ 13 (జనంసాక్షి)** : రెండో విడతలో జీపీ ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించాలని ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించడానికి అధికారులు సంసిద్ధులై ఉండాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఎన్నికల సిబ్బందిని ఆదేశించారు.

వార్త మెయిన్ 7లో

# నేడే రెండో విడత పోలింగ్

- ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు పోలింగ్
- మధ్యాహ్నం రెండు గంటల నుండి సర్పంచ్, వార్డు స్థానాలకు ఓట్ల లెక్కింపు ప్రారంభం
- హనుమకొండ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ స్నేహ శబరీష్



**హనుమకొండ ప్రతినిధి డిసెంబర్ 13 (జనం సాక్షి)** : రెండవ సాధారణ గ్రామపంచాయతీ ఎన్నికల రెండో విడత హనుమకొండ జిల్లాలోని ఐదు మండలాల్లో ఆదివారం రోజున జరగనున్న పోలింగ్ కు అన్ని ఏర్పాట్లను సిద్ధం చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ స్నేహ శబరీష్ శనివారం తెలిపారు. ధర్మసాగర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో, హసన్ పర్తి మండల కేంద్రంలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో, ఐనవోలు మండల కేంద్రంలోని జడ్పీ హైస్కూల్, వేలేరు, పరకాల మండల కేంద్రాలలోని ఎంపీడీవో కార్యాలయాల్లో పోలింగ్ సిబ్బందికి పోలింగ్ సామగ్రి పంపిణీ కోసం ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాల ద్వారా పోలింగ్ సామగ్రితో ఆయా మండలాల్లోని పోలింగ్ కేంద్రాలకు పోలింగ్ సిబ్బంది బయలుదేరి వెళ్లారు. ఎన్నికల సంఘం నియమ నిబంధనలు పోలింగ్ కేంద్రాలలో ఆదివారం జరగనున్న పోలింగ్ కోసం అన్ని ఏర్పాట్లను పూర్తి చేసినట్లు వెల్లడించారు. జిల్లాలో రెండో విడతలో ఎన్నికలు జరుగుతున్న ఐదు మండలాల్లో ఆదివారం ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు పోలింగ్ జరుగుతుందని తెలిపారు. మధ్యాహ్నం రెండు గంటల నుండి ఓట్ల లెక్కింపు ప్రారంభమవుతుందని పేర్కొన్నారు. పోలింగ్ నిర్వహణకు పోలింగ్ కేంద్రాలలో పటిష్ట ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.




# రెండో విడత ఎన్నికల నిర్వహణలో ఎలాంటి తప్పులకు తావు ఉండొద్దు

- జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్ రూరల్, డిసెంబర్13 (జనం సాక్షి)** : గ్రామపంచాయతీ రెండో విడత ఎన్నికల నిర్వహణలోఎలాంటి తప్పులకు తావు ఉండకూడదని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు.శనివారం నిర్మల్ పట్టణంలోని ఎన్టీఆర్ మినీ స్టేడియంలో ఏర్పాటు చేసిన ఎన్నికల సామాగ్రి పంపిణీ కేంద్రాన్ని ఆమె తనిఖీ చేసి మండలాల వారీగా కౌంటర్లను పరిశీలించారు.సిబ్బంది సమయానికి పోలింగ్ కేంద్రాలకు చేరుకొని ఏర్పాట్లు పూర్తి చేయాలని ఉదయం 7 గంటలకు పోలింగ్ ప్రారంభించి నిర్బంధాలు లేకుండా నిర్వహించాలని సూచించారు.ప్రతి రెండు గంటలకు పోలింగ్ శాతం నివేదికలు పంపాలని తెలిపారు.సిబ్బందికి భోజనం,త్రాగునీరు వంటి సౌకర్యాలను పరిశీలించారు.జిల్లా ఎస్పీ జానకి షర్మిల మాట్లాడుతూ రెండో విడత ఎన్నికలను పటిష్ట పోలీసు బందోబస్తుతో శాంతియుతంగా నిర్వహిస్తామని తెలిపారు.అనంతరం సోన్ మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలోని పోలింగ్ సామాగ్రి పంపిణీ కేంద్రాన్ని కలెక్టర్ తనిఖీ చేసి,విధులను జాగ్రత్తగా నిర్వహించాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్,ఆర్డీవో రత్నకళ్యాణి,డి ఆర్ డి ఓ విజయలక్ష్మి,డిఈఓ భోజన్న,ఇతర అధికారులు పాల్గొన్నారు.

# గ్రామాభివృద్ధే నా ప్రథమ లక్ష్యం

## తాడిచర్ల సర్పంచ్ అభ్యర్థి బండి స్వామి



**మల్హర్, డిసెంబర్ 13(జనం సాక్షి)**తాడిచర్ల గ్రామ అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారమే నా లక్ష్యం అని తాడిచర్ల కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి బండి స్వామి అన్నారు. ప్రతి ఇంటింటికి, వాడ వాడకు విస్తృతంగా ప్రచార కార్యక్రమం నిర్వహిస్తున్నారు.శనివారం ప్రచార కార్యక్రమంలో భాగంగా విలేకరులతో మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రతి గ్రామం అభివృద్ధి చెందుతుందని గ్రామాభివృద్ధి కావాలనుకునే ప్రజలు, యువత ఆలోచించి నన్ను గెలిపించాలని కోరారు. వార్డు సభ్యులుగా, ఉప సర్పంచ్ గా రెండు పర్యాయాలు పని చేసి ప్రజలకు సేవ చేశానని గ్రామ అభివృద్ధి, సమస్యల పట్ల పూర్తి అవగాహన ఉన్న తనను ఒక్కసారి సర్పంచ్ గా ఆశీర్వదిస్తే గ్రామంలోని ఓసిపి డేంజర్ జోన్ సమస్యతో పాటు, గ్రామానికి మౌలిక సదుపాయాలకు పాటు పడుతానని వృద్ధులు, వితంతు ఫించన్లు, పారిశుధ్యం, సిసి రోడ్లతో పాటు పలు అభివృద్ధి పనులను ప్రణాళిక బద్ధంగా శాశ్వత పరిష్కారం చూపుతనని పేర్కొన్నారు. గ్రామాభివృద్ధి తన కర్తవ్యమని తాను గ్రామానికి సేవ చేయాలనే తపనతో సర్పంచ్ గా పోటీ చేస్తున్నానని తెలిపారు.ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. తాడిచెర్ల ప్రజలు ఆశీర్వదించి ఫుట్ బాల్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ప్రజలకు, యువతకు అన్ని వర్గాల ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# పోలింగ్ కేంద్రం పరిసరాల్లో నిషేధాజ్ఞలు అమలు

## వరంగల్ సిపి సన్ ప్రీత్ సింగ్




**వరంగల్ ఈస్ట్, డిసెంబర్ 13 (జనం సాక్షి)** పోలింగ్ కేంద్రాల పరిసర ప్రాంతాల్లో నిషేధాజ్ఞలు అమలు చేస్తున్నట్లు వరంగల్ సిపి సన్ ప్రీత్ సింగ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన సోమవారం నాడు కంప్లీట్ శనివారం ప్రకటన విడుదల చేశారు. పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో శాంతి భద్రతల నిర్వహణలో భాగంగా ఈ నెల 14వ తారీకును వరంగల్, హన్మ కొండ, జనగామ జిల్లాల పరిధిలో జరిగే రెండవ విడత గ్రామ పంచాయితీ ఎన్నికల సందర్భంగా పోలింగ్ జరిగే ప్రాంతాల్లో శాంతి భద్రత పరిరక్షణలో భాగంగా పోలింగ్ కేంద్రాలకు 200 మీటర్ల పరిధిలో బి.ఎన్.ఎస్. ఎస్ సి. ఆర్. పిసి 163 ప్రకారం( 144 సెక్షన్) ప్రజలు ఐదుగురు అంతకంటే ఎక్కువ మంది గుంపులు గా చేరడం నిషేధించడం జరిగింది. ఈ నిషేధం రేపు అనగా 13తారీఖు ఉదయం 6 గంటల నుండి 14తారీకు రాత్రి 8 గంటల వరకు అమలులో వుంటుందని. ఎవరైనా ఈ ఉత్తర్వులను అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ హెచ్చరించారు.

# ఆరు గ్యారెంటీల పై కాంగ్రెస్‌ను నిలదీయాలి

## మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి



**నడికూడ, డిసెంబర్ 13 (జనం సాక్షి):**సర్పంచ్ ఎన్నికల్లో ఓటు అడగటానికి వచ్చే కాంగ్రెస్ నాయకులను ఆరు గ్యారెంటీలు ఏమయ్యాయని నిలదీయాలని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పిలుపునిచ్చారు. నడికూడ మండలం చర్లపల్లి, పులిగిల్ల,రాయపర్తి గ్రామాలలో బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థుల గెలుపుకోసం గ్రామంలో కార్యకర్తలతో ఏర్పాటుచేసిన సన్నాహక సమావేశంలో పాల్గొని చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ కార్యకర్తలంతా బేషజాలలకు పోకుండా మన అభ్యర్థి గెలుపే లక్ష్యంగా పనిచేయాలని,కాంగ్రెస్ మోసాలను గడప గడపకు వెళ్లి ప్రజలకు వివరించాలని మాయమాటలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ నాయకులు నమ్మి మరోసారి మోసపోవద్దని ప్రజలకు పిలుపునిచ్చారు.వచ్చేది బిఆర్ఎస్ ప్రభుత్వమేనని,గ్రామాలు అభివృద్ధి చెందాలంటే సర్పంచ్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులనే గెలిపించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల,గ్రామ బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ,యూత్ నాయకులు పాల్గొన్నారు.

# పోలింగ్ డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని పరిశీలించిన : కలెక్టర్ స్నేహ శబరీష్



**హనుమకొండ ప్రతినిధి డిసెంబర్ 13 (జనం సాక్షి)** :హసన్ పర్తి జడ్పీ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన పోలింగ్ డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని హనుమకొండ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ స్నేహ శబరీష్ శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఎన్నికల సిబ్బంది అటెండెన్స్ రిజిస్టర్ ను కలెక్టర్ పరిశీలించారు. మండల పరిధిలో ఎన్ని గ్రామ పంచాయతీలలో పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని, పోలింగ్ కేంద్రాల వారిగా కేటాయించిన పిఓలు, ఓపివోలు వచ్చారా అని, పోలింగ్ సామగ్రి పంపిణీ నిర్వహణకు ఏర్పాట్లు, రూట్ల వారీగా వాహనాల ఏర్పాట్లు, ఎన్నికల సిబ్బందికి భోజన ఏర్పాట్లను కలెక్టర్ పరిశీలించి వాటికి సంబంధించిన వివరాలను ఎంపీడీవో సుమన వాణి, మండల ప్రత్యేకాధికారి సంజీవరెడ్డిని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. పోలింగ్ కేంద్రాల వారిగా బ్యాలెట్ పేపర్లు అన్ని సరిగా ఉన్నాయా లేదా చెక్ చేశారా అని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. రిజర్వ్ లో ఉన్న పోలింగ్ సిబ్బందితో కలెక్టర్ మాట్లాడారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ రెండో విడతలో హనుమకొండ జిల్లాలో హసన్ పర్తి, ధర్మసాగర్, ఐనవోలు, వేలేరు, పరకాల మండలాల్లో ఆదివారం పోలింగ్ జరగనుందని తెలిపారు. రెండో విడత పై ప్రత్యేక దృష్టిని సారించామని, పెద్ద గ్రామాలైన ధర్మసాగర్, నాగారం గ్రామాలలో ఎక్కువ టేబుల్స్ పెట్టాలని, ధర్మసాగర్ లో ఏడు టేబుల్స్ తో కౌంటింగ్ ప్రక్రియ ప్రారంభిస్తామన్నారు. ఓటు కలిగిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలిహనుమకొండ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ స్నేహ శబరీష్ ఓటు హక్కు అనేది రాజ్యాంగం ప్రసాదించిన హక్కు అని, ఎన్నికలలో ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ అన్నారు.

# బిజెపి బలపరిచిన అభ్యర్థులను గెలిపించండి

## జిల్లా అధ్యక్షుడు సంతోష్ రెడ్డి



నడికూడ, డిసెంబర్ 13 (జనం సాక్షి):బిజెపి పార్టీ బలపరిచిన సర్పంచ్, వార్డు సభ్యులను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని పార్టీ జిల్లా అధ్యక్షుడు కొలను సంతోష్ రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం రోజున గ్రామపంచాయతీ సర్పంచ్ ఎన్నికల ప్రచారంలో భాగంగా పరకాల నియోజకవర్గం నడికుడ మండలంలోని రాయపర్తి గ్రామంలో బిజెపి పార్టీ బలపరిచిన అభ్యర్థి మార్త బిక్షపతి, వార్డు సభ్యుల తరపున ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నారు. గ్రామంలో ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు.ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ గ్రామ పంచాయతీలు అత్యధికంగా కేంద్ర నిధులతోనే అభివృద్ధి చెందుతాయని, మోడీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీలకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని, గ్రామాల అభివృద్ధి బిజెపి పార్టీతోనే సాధ్యమని అన్నారు. ఈనెల 17న జరిగే సర్పంచి ఎన్నికలలో మార్త బిక్షపతి కత్తెర గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు సంద్ర మధు, బిజెపి నడికూడ మండల ఉపాధ్యక్షుడు మూల తిరుపతి రెడ్డి, కార్యదర్శి అల్లం వజ్రం, సీనియర్ నాయకులు పర్నేం మల్లారెడ్డి, రవీందర్ రెడ్డి, మోత్కూరు శంకరయ్య, అడికిచర్ల పరమేష్, మారం రాజిరెడ్డి, వార్డు మెంబర్ అభ్యర్థులు, బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఫెలోషిప్ జాతీయ అవార్డు అందుకున్నా పుల్ల ప్రతాప్

**చిట్యాల, డిసెంబర్ 13( జనం సాక్షి):**మండల కేంద్రానికి చెందిన పుల్ల ప్రతాప్ ఢిల్లీలో పంచశీల ఆశ్రమంలో శుక్రవారం రోజు అంబేద్కర్ ఫెలోషిప్ నేషనల్ అవార్డును భారతీయ దళిత సాహిత్య అకాడమీ జాతీయ అధ్యక్షులు ఎస్ పి సుమనాక్షర్,జితేందర్ మను చేతుల మీదిగా పుల్ల ప్రతాప్ కు జాతీయ అవార్డు అందజేశారు.గత 15 సంవత్సరాలుగా పుల్ల ప్రతాప్ అంబేద్కర్ ఆశయాల కొరకు కృషి చేస్తూ , కళారంగాల్లో గాయకుడిగా రచయితగా సమాజంలో జరుగుతున్న అనేక విషయాలపై ప్రత్యేక కృషి చేస్తు విశిష్ట సేవలు అందిస్తున్న పుల్ల ప్రతాప్ సేవలను గుర్తించి కాకతీయ దళిత సాహిత్య అకాడమీ ఢిల్లీ వారు ఎంపిక చేయడం జరిగిందనీ అన్నారు. ఢిల్లీలో పంచశీల ఆశ్రమంలో జరగబోయే 41 వ జాతీయ అంతర్జాతీయ సదస్సులో ప్రముఖులచే ఈ అవార్డును అందిస్తున్నట్లు డాక్టర్ జితేందర్ మను తెలిపారు. అనంతరం పుల్ల ప్రతాప్ మాట్లాడుతూ నేను చేస్తున్న నా సేవలను గుర్తించి అంబేద్కర్ ఫెలోషిప్ జాతీయ అవార్డుకు ఎంపిక చేసినందుకు కాకతీయ దళిత సాహిత్య అకాడమీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ జితేందర్ మనుకి, ఎస్ పి సుమనాక్షర్ కి కృతజ్ఞతలు తెలుపారు.



# చెన్నారావుపేట సర్పంచ్ అభ్యర్థి బ్యాలెట్ నమూనా పై అభ్యంతరం



**చెన్నారావుపేట, డిసెంబర్ 13(జనం సాక్షి):** ఈనెల 17న జరగనున్న రెం డవ సాధారణ ఎన్నికలలో భాగంగా చెన్నారావుపేట గ్రామ సర్పంచ్ బ్యాలెట్ నమూనా పై బిఆర్ఎస్ బలపరిచిన చెన్నారావుపేట గ్రామ సర్పంచ్ అభ్యర్థి కంది శ్వేత కృష? చైతన్య రెడ్డి అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ మేరకు శనివారం జిల్లా కలెక్టర్ సత్య శారద, జిల్లా పంచాయతీ అధికారి కల్పన, మండల ఎన్నికల అధికారి, ఎంపీడీవో వెంకట శివానంద్ లకు అభ్యంతరం తెలుపుతూ ఫిర్యాదు చేశారు. సర్పంచ్ అభ్యర్థికి సంబంధించిన బ్యాలెట్ ను క్రమ పద్ధతిలో సీరియల్ గా పాత నమూనా ప్రకారం సింగిల్ కాలంలో అభ్యర్థుల గుర్తులు వచ్చే విధంగా కాకుండా అభ్యర్థుల గుర్తులను ఒకే బ్యాలెట్ లో డబుల్ కాలంలో ముద్రించడం జరిగిందన్నారు. కావున గ్రామంలోని ఓటర్లు స్వస్తిక్ ముద్ర ద్వారా ఓటు వేస్తే ఇతర అభ్యర్థికి ఓటు పడే అవకాశం ఉందన్నారు. అట్టి బ్యాలెట్ నమూనాను మార్చి పాత పద్ధతిలో అభ్యర్థుల గుర్తులను సీరియల్ కాలంగా ఒకే వైపు అందరి గుర్తులు వచ్చే విధంగా చూసి న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు కుండె మ్మల్లయ్య, హంస విజయరామరాజు, జున్నుతుల మహేందర్ రెడ్డి, కుసుమ నరేందర్, తదితరులు పాల్గొన్నారు. ఈ విషయంపై మండల ఎన్నికల అధికారి, ఎంపీడీవో వెంకట శివానంద్ ను వివరణ కోరగా ఎన్నికలకు సంబంధించిన బ్యాలెట్ పత్రాలు జిల్లా కలెక్టర్, డిపిఓల ద్వారా మండల పరిషత్ కార్యాలయానికి వచ్చినట్లు తెలిపారు. ఈ విషయాన్ని జిల్లాకలెక్టర్,డిపిఓలదృష్టికితీసుకువెళ్లినట్లుఆయన వివరించారు.

# మాయమాటలు చెప్పే వారిని నమ్మొద్దు



### రాష్ట్ర ట్రేడ్ కార్పొరేషన్ చైర్మన్ ఐత ప్రకాశ్ రెడ్డి

### పార్టీ లో ఉంటూ వేరే పార్టీ గెలుపు కోసం పని చేస్తే కఠిన చర్యలు

**కాళేశ్వరం , డిసెంబర్ 14 , ( జనం సాక్షి)** తెలంగాణలో బిఆర్ఎస్‌పార్టీ చంపబడ్డది అని , నాకు ఎవరో చుట్టం అని గెలిచాక పార్టీ లోకి తీసుకుంటా అని ప్రచారం చేస్తే సహించేది లేదని తెలంగాణ రాష్ట్ర ట్రేడ్ కార్పొరేషన్ చైర్మన్ అయిత ప్రకాశ్ రెడ్డి అన్నారు. శనివారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాళేశ్వరం లో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ తాను గత 60 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీ లో ఉన్నానని బిఆర్ఎస్ , టిడిపి నేతలతో లోపాయికారి ఒప్పంద రాజకీయాలు చేసిన చరిత్ర తనకు లేదని వెల్లడించారు .ఎవరో మాయ మాటలు చెప్తే ఎవరు నమ్మొద్దు అని , కాళేశ్వరం కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా మెంగని అశోక్ ను రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ప్రకటించారు అని ఆయన తెలిపారు . జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కోట రాజబాపు మాట్లాడుతూ బలమైన వ్యక్తి సొంత పార్టీ పేరు చెప్పుకొని గెలవాలి కానీ గెలిచాక నేను ఆ పార్టీ లోకి వెళ్తా, ఈ పార్టీ లోకి వెళ్తా అంటే ఆత్మ వంచన చేసుకొని ఆయన బలహీనుడు అని ఒప్పుకున్నాడు అని అది ప్రజలు అర్థం చేసుకోవాలి అని అన్నారు.బలమైన వ్యక్తి చావు వరకైనా, రేవు వరకైనా పోరాటం చేస్తాం అని చెప్పుకుంటాడు అని ఈ విషయం మీరు గుర్తు పెట్టుకొని పోరాటం చేసి మెంగని అశోక్ ని భారీ మెజారిటీతో గెలిపించండి అంటూ కార్యకర్తలకు సూచించారు. జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు బట్టు కరా?కర్ మాట్లాడుతూ కాళేశ్వరం ప్రాంతం అభివృద్ధి దిశలో నడవాలంటే రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ వల్లే అవుతుందని గ్రామ ప్రజలు గ్రహించాలని తెలిపారు.కాంగ్రెస్ పార్టీలో ఉంటూ వేరే పార్టీ గెలుపు కోసం పాల్పడే కాంగ్రెస్ శ్రేణులపై కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాళేశ్వరం సర్పంచ్ అభ్యర్థి మెంగని అశోక్ , జిల్లా డిసిసి ప్రధాన కార్యదర్శి కామిడి శ్రీనివాస్ రెడ్డి , మహాదేవపూర్ పి ఎ సి ఎస్ చైర్మన్ చల్ల తిరుపతి రెడ్డి, మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మాడుగుల పవన్ శర్మ, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు లేతకరి రాజబాబు, కాటారం మాజీ ఎంపీపీ పంతకాని సమ్మయ్య ,మహదేవపూర్ మాజీ ఎంపీపీ బందెల సత్తెమ్మ, కాళేశ్వరం సీనియర్ నాయకులు గందేసిరి సత్యనారాయణ, గందేసిరి మధు , హైదర్ , మాచర్ల అరుణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రిటర్నింగ్ అధికారులకు అన్యాయం

### పిఆర్టియు మండల అధ్యక్షుడు అచ్చ సుదర్శన్



**నడికూడ, డిసెంబర్ 13 (జనం సాక్షి):**గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణలో కీలక పాత్ర పోషిస్తున్న రిటర్నింగ్ అధికారులు, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు తీవ్ర అన్యాయానికి గురవుతున్నారని నడికుడ మండల శాఖ పిఆర్టియు అధ్యక్షులు అచ్చ సుదర్శన్ అన్నారు. రాష్ట్ర ఎన్నికల కమిషన్ జారీ చేసిన ఉత్తర్వులు ఒక విధంగా ఉంటే,పంచాయతీ రాజ్ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ విడుదల చేసిన ఉత్తర్వులు పూర్తిగా భిన్నంగా ఉన్నాయని విమర్శించారు. ఎస్ ఇ సి సిఫార్సుల ప్రకారం పారి తోషికాన్ని సవరించాలని రోజువారి అలవెన్సులు అదనపు డి ఏ చెల్లించాలని డిమాండ్ చేశారు.

## కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గా హసీనాభానో అక్బర్ ఖాన్‌ను బారిమేజార్టీతో గేలిపియాలి



**మహదేవపూర్ డిసెంబర్ 13 జనంసాక్షి** కాంగ్రెస్ పార్టీ మహదేవపూర్ సర్పంచ్ అభ్యర్థిగా హసీనాబానో అక్బర్ ఖాన్ ను పేరును మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ప్రకటించడం జరిగిందని.రాష్ట్రట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ అయితప్రకాష్ రెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బట్టు కరా?కర్ మహదేవపూర్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమక్షంలో తమ పేరును వేల్లడిచడం జరిగిందన్నారు.ఈసందరరేగా రాష్ట్ర ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ అయితే ప్రకాష్ రెడ్డి. జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బట్టు కరుణాకర్ మాట్లాడుతూ. కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మహిళా నాయకురాలు ఎన్నికల ప్రచారం లో పాల్గొని సర్పంచ్ అభ్యర్థి హసీనాబానో అక్బర్ ను బారిమేజార్టీతో గేలిపియాలని అన్నారు.ఈకార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కోటరాజబాబు.మాజిఎంపిపి రాణి బాయి.మాజీ సింగిల్ విండో చైర్మన్ వామన్ రావు . నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా 56వ రక్షణ పక్షోత్సవాలు




**శ్రీరాంపూర్(జనంసాక్షి):**సింగరేణిలో 56వ వార్షిక రక్షణ పక్షోత్సవాలలో భాగంగా శ్రీరాంపూర్ సింగరేణి ఏరియా గనులు ఎస్ఆర్పీ 3,3%గూ%,ఆర్కే 5,వ ృత్తి శిక్షణ కేంద్రంలో బెల్లంపల్లి రీజియన్ సేఫ్టీ జిఎం రఘుకుమార్,రక్షణ వారోత్సవాల ఇన్స్పెక్షన్ కమిటీ కన్వీనర్లు,ఏరియా ఎస్ఒటు జిఎం సత్యనారాయణ పాల్గొనగా వార్షిక రక్షణ పక్షోత్సవాల కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందరరేగా వారు మాట్లాడుతూ సింగరేణిలో రక్షణ పై తీసుకుంటున్న చర్యలను ప్రతి ఒక్క ఉద్యోగ అధికారి తెలుసుకొని ముందుకు వెళ్లాలని, ప్రమాదాలు జరగకుండా ఉండాలంటే అందరూ ఎస్ఎంపి,ఎస్ఒపి లను పాటించాలని,ఉద్యోగులలో రక్షణ ప్రాముఖ్యతని పెంపొందించుకోవాలని, జీరో హర్మ్ టార్గెట్ సాధించాలని సూచించారు.రక్షణ పరికరాలతో కంపెనీ నియమాలను పాటించినప్పుడే ప్రమాద రహిత సింగరేణిగా తీర్చిదిద్దుకోవచ్చునని,ప్రతి సింగరేణి ఉద్యోగి, యాజమాన్యము,యూనియన్ నాయకులు అందరూ కలిసి కట్టుగా ప్రమాద నివారణకు పాటు పడినప్పుడే,జీరో హర్మ్ సింగరేణిగా మార్చుకోవచ్చునని తెలిపారు.ఈ కార్యక్రమంలో గుర్తింపు సంఘం నాయకులు,గనుల ఏజెంట్లు,వే ్నేజర్లు, ఇన్స్పెక్షన్ కమిటీ సభ్యులు ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

### శాంతియుత ఎన్నికల నిర్వహణే పోలీస్ శాఖ ప్రధాన లక్ష్యం తొర్రరు సీఐ

**పెద్దవంగర డిసెంబర్ 13(జనం సాక్షి )**నేడు మండల లో నిర్వహించనున్న రెండవ విడత పంచాయతీ ఎన్నికలను శాంతియుతంగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు అన్ని రకాల భద్రతా చర్యలను పకడ్బందీగా చేపట్టామని తొర్రూర్ సిఐ తెలిపారు.పోలీస్ అధికారులు, సిబ్బందితో భారీ బందోబస్తు ఏర్పాటు చేసినట్టు తెలిపారు.ప్రతి గ్రామంలో పకడ్బందీ భద్రతా చర్యలుసమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద అదనపు బలగాల మోహరించయని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్సై ఎస్సైలు, ఏ ఎస్సైలు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..



## నేడు గ్రామాల్లో ఎమ్మెల్యే దొంతి ప్రచారం

### కాంగ్రెస్ మండల అధ్యక్షులు సిద్ధన రమేష్



**చెన్నారావుపేట, డిసెంబర్ 13 (జనం సాక్షి):** గ్రామపంచాయతీ ఎన్ని కల ప్రచారంలో భాగంగా చెన్నారావుపేట మండలంలో నేడు ఆదివారం నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి గ్రామ సర్పంచ్ అభ్యర్థుల తరఫున ప్రచారం నిర్వహించనున్నట్లు కాంగ్రెస్ మండల అధ్యక్షులు సిద్ధన రమేష్ శనివారం తెలిపారు.మండలంలోని లింగగిరి, బాపునగర్, పత్తి నాయక్ తండ, సూర్యపేట తండా,గొల్లపల్లి, ఖాదర్ పేట, జల్లి, ఎల్లయ్యగూడెం, చెరువుకొమ్ము తండా, బోడమాణిక్యం తండా, 16 చింతల తండా, పుల్లయ్యబోడు తండ,చెన్నారావుపేట గ్రామాలలో పర్యటిస్తూ ప్రచారం నిర్వహిస్తారని తెలిపారు. గ్రామాలలోని కాంగ్రెస్ నాయకులు, గ్రామస్థాయి శ్రేణులు, కార్యకర్తలు, అభ్యర్థులు విజయవంతం చేయాలని కోరారు.

## ప్రశాంత ఎన్నికల నిర్వహణకు పటిష్ట బందోబస్తు

### మండల ఎన్నికల పోలీస్ ఇంచార్జ్ డి.ఎస్.పి నారాయణ నాయక్



**చిట్యాల, డిసెంబర్ 13( జనం సాక్షి):** మండల పరిధిలో జరగనున్న గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణకు పటిష్ట బందోబస్తు చర్యలు చేపట్టినట్లు మండల ఎన్నికల పోలీస్ ఇంచార్జ్ డి.ఎస్.పి నారాయణ నాయక్ తెలిపారు .ఈ మేరకు శనివారం మండల కేంద్రంలోని రైతు వేదిక లో సీఐ మల్లేష్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డి.ఎస్.పి నారాయణ నాయక్ పాల్గొని మాట్లాడారు. ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా చూడాలని తెలిపారు. మండలానికి ప్రత్యేకంగా 200 మంది పోలీస్ సిబ్బందిని జిల్లా ఎస్పీ కేటాయించడం జరిగిందని,మండల ప్రజలు, ఓటర్లు ఎలాంటి భయం లేకుండా స్వేఛగా, నిరరయంగా తమ ఓటు హక్కును వినియోగించుకునేలా భరోసా కల్పించాలని అన్నారు.ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావు లేకుండా సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఎన్నికల విధుల్లో సిబ్బంది పాటించవలసిన నియమాలను వివరిస్తూ చేయవలసినవి, చేయకూడనివి దిశ నిర్దేశం చేశారు.

## గురువు వద్ద గౌరవ ప్రదం పొందిన శిష్యుడు



**కడెం: డిసెంబర్ 13(జనం సాక్షి)** కడెం మండలంలోని మాసాయిపేట్ గ్రామానికి చెందిన ఒక వ్యక్తి గురువు వద్ద గౌరవప్రదం పొందడంతో శిష్యుని గురువు సన్మానించాడు. మాసాయిపేట్ గ్రామానికి చెందిన దుర్గం రాజేష్ అను అతడు ఖానాపూర్ లోని కిరణ్ కుమార్ హాస్పిటల్ లో డాక్టర్ కిరణ్ కుమార్ వద్ద గత కొద్ది సంవత్సరాల క్రితం స్టాఫ్ గా అతని వద్ద పని చేస్తూ వైద్యం నేర్చుకున్నాడు. అయితే మొన్న జరిగిన స్థానిక ఎన్నికల్లో మాసాయిపేట్ గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా అతని భార్య దుర్గం లహరిక రాజేష్ పొటిచేసి ఘన విజయం సాధించడంతో శనివారం రోజున డాక్టర్ కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో మాసాయిపేట గ్రామంలోని గ్రామపంచాయతీ వద్ద సర్పంచ్ గ విజయం సాధించిన తన శిష్యుడు రాజేష్ లహరికను ఘనంగా సన్మానించారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ... శిష్యుడిగా వైద్యంలో తన దగ్గర చేరి ప్రజలకు ఆర్ఎంపీ డాక్టర్ గా ఎప్పటికప్పుడు వైద్య సేవలందిస్తూ ప్రజలమన్ననలు, అభిమానం పొంది నేడు గ్రామ సర్పంచిగా తన గ్రామాన్ని పాలించే విధంగా ఎదగడం ఎంతో ఆనందంగా ఉందని సంతోషిస్తూ వారిని అభినందించాడు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

# వీడిసి ఆధ్వర్యంలో సన్మానం




**ఖానాపూర్ డిసెంబర్ 13 (జనం సాక్షి)** మండలంలోని తర్లపాడు గ్రామంలో ఇటీవల జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికలలో నూతన ంగా ఎన్నికైన గ్రామ పాలకవర్గానికి గ్రామ అభివృద్ధి కమిటీ ఆధ్వ ర్యంలో సన్మానించారు. శనివారం సర్పంచ్ సచిన్, ఉప సర్పంచ్ సార్ల నరసయ్య లతో పాటు వార్డు సభ్యులను పూలమాలలు వేసి శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు కౌసల్య, జ్యోతి, మహేందర్, రమేష్, విజయ, గోదావరి లతోపాటు గ్రామ అభివృద్ధి కమిటీ చైర్మన్ కలమడుగు లక్ష్మణ్, సభ్యులు బల్యాల శ్రీనివాస్, రమేష్, సురేష్, రాములు, రమేష్, శ్రీనివాస్, నరసయ్య, తదితరులు ఉన్నారు.

# సర్పంచ్ ఎన్నికల్లో బీసీ అభ్యర్థులకు పట్టం కట్టండి

- **బీసీ రాజ్యాధికార సమితి జిల్లా అధ్యక్షులు వంగ రవి యాదవ్**

**వరంగల్ ప్రతినిధి, డిసెంబర్ 13 (జనంసాక్షి):** రెండో విడత గ్రామపంచాయతీ ఎన్నికల్లో బీసీ అభ్యర్థులకు పట్టంకట్టి నీతి నిజాయితీ గల సర్పంచ్ అభ్యర్థులను ఎన్నుకోవాలని బీసీ రాజ్యాధికార సమితి వరంగల్ జిల్లా అధ్యక్షులు వంగ రవి యాదవ్ ఓటర్లను కోరారు. శనివారం విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రజానీకానికి బీసీ రాజ్యాధికార సమితి వ్యవస్థాపక అధ్యక్షులు ప్రజా ఐక్య కూటమి చైర్మన్ దాసు సురేష్ విజ్ఞప్తి మేరకు తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్నటువంటి సర్పంచ్ ఎలక్షన్లలో 14 వ తారీకు జరగబోయేటువంటి ఎలక్షన్లలో, 17 తారీకు జరగబోయే సర్పంచ్ ఎలక్షన్లలో బీసీ ఎస్సీ ఎస్టీ మంచి నాయకున్ని చూసి ఎన్నుకోవాలని మచ్చ లేనటువంటి నాయకుని ఎన్నుకొని గ్రామ అభివృద్ధికి పాటు పడాలన్నారు. మంచి నీతి నిజాయితీపరులు




గల అభ్యర్థులను ఎన్నుకోవాలని బీసీ రాజ్యాధికార సమితి విజ్ఞప్తి చేస్తున్నట్లు వివరించారు. ఎప్పుడైనా కూడా బీసీ రాజ్యాధికార సమితి యొక్క సంపూర్ణ మద్దతు బీసీ అభ్యర్థులకు ఉంటుందని రవి యాదవ్ తెలిపారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బీసీ ఎస్సీ ఎస్టీ అభ్యర్థులు గెలుపొంది ఆ తర్వాత కూడా ఈ తెలంగాణ రాష్ట్రంలో బీసీ ముఖ్యమంత్రి కావాలని దృఢ సంకల్పంతో మనందరం కూడా కలిసి ముందుకు పోవాలి. ఏదైతే గ్రామంలో వచ్చేటువంటి నిధులతోటి గ్రామాన్ని అభివృద్ధి చేసే నాయకులనే ఎన్నుకొని గ్రామ అభివృద్ధికి తోడ్పడే వారికి చేయూతనివ్వాలన్నారు. అనునిత్యం ప్రజల వెనువెంట ఉండే అటువంటి అభ్యర్థులను ఎన్నుకొని మండల గ్రామ అభివృద్ధికి పాటు పడుతామని తెలిపారు. చలికాలం కాబట్టి ఇండ్లలో ఉన్నటువంటి వ్యక్తులు బయటికి వెళ్లలేని స్థితిలో ఉన్న వాళ్లను యువతి యువకులు తమకు ఉన్నటువంటి వాహనాలలో పోలింగ్ కేంద్రానికి తరలించి ఓటు ఎవరికి వేయాలని తెలియజెప్పి ఓటు వేపించి గ్రామ అభివృద్ధికి పాటుపడాలని రవి యాదవ్ విజ్ఞప్తి చేశారు.




## సర్పంచ్ కర్రె లక్ష్మిని సన్మానించిన సీపీఐ

**హనుమకొండ ప్రతినిధి డిసెంబర్ 13 (జనంసాక్షి) :** హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలంలోని గోపాల్ పూర్ గ్రామ సర్పంచిగా సీపీఐ నుండి ఎన్నికైన కర్రె లక్ష్మి బిక్షపతిని ఘనంగా సన్మానించారు. శనివారం హనుమకొండ బాల సముద్రంలోని సీపీఐ జిల్లా కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమానికి సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సర్పంచిగా ఎన్నికైన కర్రె లక్ష్మి బిక్షపతిని శాలువా, బొకేతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ గ్రామ సమస్యల పరిష్కారంలో ముందుండాలని, గోపాల్ పూర్ గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చి దిద్దాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి, రాష్ట్ర సమితి సభ్యులు షేక్ బాష్ మియా, ఆదరి శ్రీనివాస్, జిల్లా సహాయ కార్యదర్శి తోట బిక్షపతి,జిల్లా కార్యవర్గ సభ్యులు కర్రె లక్ష్మణ్, ఉట్కూరి రాములు, గన్నారపు రమేష్, మునిగాల బిక్షపతి,ఏదునూరి వెంకట్రాజం, మంచాల రమాదేవి,నేదునూరి రాజమౌళి, బాషబోయిన సంతోష్, కొట్టెపాక రవి, నాయకులు గుంటి రాజేందర్,యాళ్ల సంజీవ్, అలువాల రాజు, పి.రాము, వై.నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికలకు సర్వం సిద్ధం



పెద్దవంగర డిసెంబర్ 13(జనం సాక్షి )తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు సర్వం సిద్ధమైంది మరియు ప్రక్రియ ఇప్పటికే కొనసాగుతోంది. తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం గ్రామ పంచాయతీ ఎన్నికల రెండవ విడత నిర్వహించబడుతుంది. సర్పంచ్ మరియు వార్డు సభ్యుల స్థానాలకు ఎన్నికలు జరుగుతున్నాయి. ఎన్నికల సామగ్రిని ఆయా పోలింగ్ కేంద్రాలకు తరలించారు, పకడ్బందీ ఏర్పాట్లు చేశారు, మరియు భద్రతను కట్టుదిట్టం చేశారు. ఎంపీడీఓ వేణుమాధవ్ తెలిపారు.

## కారు జోరుకు.. హస్తం బేజారు

- **గ్రామాలను అన్ని విధాలుగా అభివృద్ధి చేసిన ఘనత బిఆర్ఎస్ పార్టీదే..**
- **పరకాల మాజీ శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి..**



**ఆత్మకూర్, డిసెంబర్ 13 (జనం సాక్షి):** నియోజకవర్గంలోని అన్ని గ్రామాలను అభివృద్ధి చేసిన ఘనత బిఆర్ఎస్ పార్టీదేనని పరకాల మాజీ శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి అన్నారు. శనివారం ఆత్మకూరు మండలంలోని హౌస్ బుజుర్గ్, కామారం,గూడెప్పాడ్ ,అగ్రంపాడు, నాగయ్య పల్లి గ్రామాలలో బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచ్,వార్డుల అభ్యర్థుల గెలుపు కోసం ఏర్పాటుచేసిన సన్నాహక సమావేశాల్లో వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ..గ్రామాలలో బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగిన అభివృద్ధి తప్ప గడిచిన రెండేళ్లలో రేవంత్ రెడ్డి పాలనలో జరిందేమీలేదన్నారు.గ్రామాల్లో ఎక్కడి సమస్యలు అక్కడే ఉన్నాయని అన్నారు.ప్రజా సమస్యలు పట్టించుకొని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గద్దె దించాలని దానికి స్థానిక సంస్థల ఎన్నికల నుండే పునాది వేయాలని అన్నారు.బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను వారికి కేటాయించిన గుర్తులపై ఓటు వేసి అధ్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.కాంగ్రెస్ నాయకుల కల్లబొల్లి మాటలు నమ్మి మరోసారి మోసపోవద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు లేతకుల సంజీవరెడ్డి, బో ల్లోజు కుమారస్వామి బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మర్యాదపూర్వకంగా డీఈఓ ను కలిసిన టిఆర్టిఎఫ్




**హనుమకొండ ప్రతినిధి డిసెంబర్ 13 (జనం సాక్షి)** :హనుమకొండ డిఈఓ నూతనంగా బాధ్యతలు చేపట్టిన గిరిరాజ్ గౌడ్ ని శనివారం టిఆర్టిఎఫ్ జిల్లా నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మన చీఫ్ పాట్రన్ లక్కిరెడ్డి సంజీవరెడ్డి మరియు స్టేట్ అసోసియేట్ ప్రెసిడెంట్ లూనావత్ నరేందర్ నాయక్, జిల్లా అధ్యక్షులు గుండు సదానందం, అధ్యక్షులు బాసిరి రాజి బాపురావు మరియు ఎస్ రవీందర్ కలిసి పలు అంశాలపై డీఈఓ తో చర్చించడం జరిగింది. డీఈఓ కూడా సమస్యల సాధన పట్ల మీ యొక్క సహకారం కావాలని అట్లాగే తనవంతు సహకారం చేసి జిల్లాలో ఉన్నటువంటి ఈ సమస్యను పరిష్కార చేస్తానని తెలియజేశారు.

## గ్రామ అభివృద్ధే లక్ష్యంగా కృషి చేస్తా

**సర్పంచ్ ముక్కెర స్వరూప రవి యాదవ్**

**స్టేషన్ ఘన్ పూర్, డిసెంబర్ 13 ( జనం సాక్షి ) :** ప్రజలందరి సహకారంతో గ్రామ అభివృద్ధే లక్ష్యంగా అన్ని విధాల కృషి చేస్తానని గ్రామ నూతన సర్పంచ్ ముక్కెర స్వరూప రవి యాదవ్ అన్నారు. మండలం లోని కొత్తపల్లి గ్రామంలో నూతన సర్పంచ్ ముక్కెర స్వరూప రవి యాదవ్ శనివారం జనంసాక్షితో మాట్లాడుతూ పార్టీలకతీతంగా అందరినీ కలుపుకుపోయి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని అన్నారు. ఎమ్మెల్యే కడియం శ్రీహరి, ఎంపీ డాక్టర్ కడియం కావ్య నాయకత్వంలో గ్రామంలో నెలకొని ఉన్న సమస్యలు పరిస్కరి స్తానని అన్నారు. ప్రజలందరి సహకారంఉంటేనే గ్రామం అన్నివిధాల అభివృద్ధి చెందుతుందనిఅన్నారు.తనను ఆశీర్వదించి గెలిపించిన ప్రజలందరికీ ప్రత్యేక కృతజ్ఞ తలు తెలిపారు.



## ఘనంగా శ్రీ బుగులు వెంకటేశ్వర స్వామి కళ్యాణం



**స్టేషన్ ఘన్ పూర్, డిసెంబర్ 13 ( జనం సాక్షి ) :** చిల్పూర్ మండల కేంద్రంలోని చిల్పూర్ గుట్ట శ్రీ బుగు లు వేంకటేశ్వరస్వామి దేవస్థానంలో శనివారం రోజును పురస్కరించుకొని ఆలయకార్యనిర్వా హణాధికారి బి లక్ష్మీప్రసన్న ఆధ్వర్యంలో శ్రీస్వామి వారి వార కల్యాణ ము వేదమంత్రోచరణలతో అర్చకులు వైభవంగా నిర్వ హించారు. వివిధ గ్రామాల నుండి పట్టణాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.కళ్యాణ అనంత రం అన్నప్రసాదవితరణ కార్యక్రమం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో దేవాలయ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు, ధర్మకర్తల మండలి సభ్యులు, దేవాలయ ఈవో లక్ష్మీప్రసన్న, జూనియర్ అసిస్టెంట్ కె మోహన్, ప్రధాన అర్చకుడు బ్రాహ్మణపల్లి రవీందర్ శర్మ, అర్చకులు సౌమిత్రి శ్రీ రంగాచార్యులు, కృష్ణమా చార్యులు, రికార్డ్ అసిస్టెంట్ వీరన్న, ఆలయ సిబ్బంది విశాల్, కృష్ణా, మహేష్, రాజశేఖర్, అన్నప్రసాద దాతలు వల్లేపు యాదగిరి - యాదమ్మ, బూరగడ్డ జ్యోతి, ఆదిత్య, అక్షిత,నల్లకుంట సాయి క్రిష్ణ - తేజస్వి, వివిధ గ్రామాల భక్తులు పాల్గొన్నారు.

## కొప్పూర్ సర్పంచ్ గద్ద కుమారస్వామికి ఘన సన్మానం

**క్రీడలకు ప్రోత్సాహమే తమ విజయానికి మూలం : అరేంజ్ ఆర్మీ యూత్..**

భీమదేవరపల్లి, డిసెంబర్ 13(జనం సాక్షి) : హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం కొప్పూర్ గ్రామపంచాయతీ సర్పంచ్‌గా నూతనంగా ఎన్నికైన గద్ద కుమారస్వామి ని శనివారం అరేంజ్ ఆర్మీ యూత్ సభ్యులు ఘనంగా సన్మానించారు.ఈ ఈ సందర్భంగా యూత్ సభ్యులు మాట్లాడుతూ,గ్రామంలో యువతను క్రీడల వైపు ప్రోత్సహిస్తూ ఎప్పటికప్పుడు వెన్నంటి ఉండిన గద్ద కుమారస్వామి సేవలే సర్పంచ్ ఎన్నికల్లో తమ విజయానికి ప్రధాన కారణమని పేర్కొన్నారు.క్రీడా మైదానాల అభివృద్ధి, యువతకు అవసరమైన సదుపాయాల కల్పనలో ఆయన చేసిన కృషి మరువలేనిదని కొనియాడారు. సన్మానానికి ప్రతిస్పందించిన సర్పంచ్ గద్ద కుమారస్వామి మాట్లాడుతూ,గ్రామ యువత క్రీడల్లో ముందంజలో నిలవాలన్నదే తన లక్ష్యమని, భవిష్యత్తులోనూ క్రీడలకు మరింత ప్రోత్సాహం అందిస్తానని హామీ ఇచ్చారు.

